క్లుప్తంగా

దొరికిన స్టార్టర్ల దొంగలు

కుంటాల:మండలంలోని ఓలా, కుంటాల గ్రామాల్లోని పంట చేన్లలో స్టార్టర్లు, సోలార్ పరికరాలను ఎత్తుకెళ్లిన దొంగలను బుధవారం కుంటాలలో గ్రామస్తులు పట్టుకుని పోలీసులకు అప్పజెప్పారు. రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై భాస్కరాచారి తెలిపారు.

దండారీ ఉత్సవాలు



పట్టణంలో సందడి చేస్తున్న ఆదివాసీలు

ఖానాపూర్: మండలంలోని అడవి సారంగాపూర్ పంచాయతీలో ఉన్న జిల్లెడుకుంట, అడవి సారంగాపూర్, సింగాపూర్ పంచాయతీ పరిధిలోని సింగాపూర్ తండాలో బుధవారం దండారీ ఉత్సవాలు నిర్వహించా రు. సింగాపూర్ తండా ఆదివాసీలు గుస్సాడీ వేషధారణలో ఖానాపూర్‌లోని వీధుల్లో నృత్యాలు చేస్తూ సందడి చేశారు. మున్సిపల్ చైర్మన్ సత్యం గుస్సాడీ టోపీ ధరించి ఆదివాసీలతో కలిసి నృత్యాలు చేశారు.

'ఆక్రమణల నుంచి చెరువులను కాపాడాలి'

నిర్మల్‌టౌన్: జిల్లాలోని గొలుసుకట్టు చెరువులను ఆక్రమణల నుంచి కాపాడి పూడిక తీసి అభివృద్ధి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొమ్మెన సురేశ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈనెల 28, 29వ తేదీల్లో జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ భవనంలో సీపీఎం మహాసభలు నిర్వహించామన్నారు. ఈసందర్భంగా 14 మందితో జిల్లా కమిటీని ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. నాయకులు ఉన్నారు.

2 నుంచి యోగా పోటీలు

ఖానాపూర్: మండలంలోని మస్కాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో నవంబర్ 2వతేదీ నుంచి నిర్వహించే ఉమ్మడి జిల్లా స్థాయి యోగా పో టీలను అండర్-17 బాలబాలికలు సద్వి నియోగం చేసుకోవాలని యోగా పోటీల కన్వీనర్, పాఠశాల హెచ్ఎం నరేందర్‌రావు తెలి పారు. బుధవారం ఆయన మండలంలోని మస్కాపూర్‌లో మాట్లాడారు. జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ పోటీలకు నాలుగు జిల్లాల క్రీడాకారులు సర్టిఫికెట్లు, ఆధార్ వెంట తీసుకురావాలని సూ చి ంచారు. వివరాలకు 99631 68632 నెంబ ర్‌లో సంప్రదించాలని కోరారు. సమావేశంలో పీడీ షేక్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సప్తాహం

కుభీర్: మండలంలోని పార్డి(కె) రాజరాజేశ్వర మందిరంలో వారం రోజులుగా కొనసాగుతున్న తాళసప్తాహం ముగిసింది. మంగళవారం రాత్రి, బుధవారం భజనలు, కీర్తనలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో శోభాయాత్ర నిర్వహించి అన్నదానం చేశారు. వీడీసీ, ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

గంగాపూర్ బస్సు ప్రారంభం



బస్సుకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

కడెం: మండలంలోని మారుమూల ప్రాంతాలైన గంగాపూర్, దత్తోజీపేట్‌కు బుధవా రం ఆర్టీసీ బస్సును పునఃప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామానికి వచ్చిన బస్సుకు గ్రామస్తులు స్వాగతం పలికి పూజలు నిర్వహించారు. సరైన రోడ్డు లేని కా రణంగా ఆర్టీసీ అధికారులు ఏటా వానాకాల సీజన్‌లో బస్సును నిలిపివేసి మళ్లీ పునరుద్ధరిస్తారు.

అంగన్‌వాడీ టీచర్లు సమయపాలన పాటించాలి

లక్ష్మణచాంద: అంగన్‌వాడీ టీచర్లు సమయపాలన పాటిస్తూ లబ్ధిదారులకు పోషకా హారం అందించాలని ఐసీడీఎస్ సీడీపీవో నాగమణి అన్నారు. లక్ష్మణచాందలో అంగన్‌వాడీ టీచర్లతో నిర్వహించిన సమావేశంలో సీడీపీవో మాట్లాడారు. రిజిస్టర్లు సక్రమంగా నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు చిన్నారుల ఎత్తు, బరువు వివరాలను నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాధ, సూపర్‌వైజర్ భాగ్యవతి తదితరులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ముధోల్: మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన బాలికల కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టుల భర్తీకి మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ శిరీష పేర్కొన్నారు. పీజీటీ భౌతికశాస్త్రం, జెఎల్ గణితం బోధించేందుకు సంబంధిత సబ్జెక్టు పీజీలో 60శాతం ఉత్తీర్ణత, బీఎడ్‌లో టెట్ అర్హత ఉండాలని పేర్కొన్నారు. నవంబర్ 4 వరకు టీటీడబ్ల్యూయూఆర్ బీసీ బాలికల కళాశాలలో నేరుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పండుగ వేళ ట్రాఫిక్ కష్టాలు

జిల్లా కేంద్రంలో బుధవారం ఎక్కడ చూసినా ట్రాఫిక్ కష్టాలే దర్శనమిచ్చాయి. దీపావళి పండుగ నేపథ్యంలో మార్కెట్ ప్రాంతం కొనుగోలుదారులతో కిటకిటలాడింది. భారీసంఖ్యలో వాహనాలు రావడంతో బస్టాండ్ ప్రాంతంలో జనం అవస్థలు పడ్డారు. ఓల్డ్ బస్టాండ్, న్యూబస్టాండ్ ప్రాంతంలో ఇష్టానుసారం వాహనాలను పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రమైంది. ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు పోలీసులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు రాకపోకలకు తీవ్రఇబ్బందులు పడ్డారు.

- సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్



బస్టాండ్ సమీపంలో రోడ్లపై పార్కింగ్ చేసిన వాహనాలతో ఇబ్బందులు పడుతున్న జనం 00



బస్టాండ్ ముందు ట్రాఫిక్ జామ్



ఈద్‌గాం చౌరస్తాలో సిగ్నల్స్ పనిచేయకపోవడంతో పెరిగిన ట్రాఫిక్

ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- జెడ్పీ సీఈవో గోవింద్
- మండల కేంద్రాల్లో సిబ్బందికి శిక్షణ

సోన్: సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి, జెడ్పీ సీఈవో గో విండ్ అన్నారు. బుధవారం మండలంలోని రైతువేదికలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయ, కుల సర్వేపై శిక్షణ కార్యక్రమం నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. సర్వే కోసం కుటుంబసభ్యులు ఆధార్, ధరణి, పట్టాదారు పాసుపుస్తకం, రేషన్ కార్డులను అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. ఎంపీడీవో సురేశ్, తహసీల్దార్ మల్లేశ్, ఎంపీవో ఖలీల్ హైమద్, ఏవో వినోద్‌కుమార్, ఆయా గ్రామాల కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్వరం: సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో వెంకటరమేశ్ అన్నారు. బుధవారం లోకేశ్వరంలోని రైతువేదికలో సర్వేపై పంచాయతీ కార్యదర్శులకు, అంగన్‌వాడీ టీచర్లకు, ఆశావర్కర్లకు, ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ నిర్వహించారు. తహసీల్దార్ మోతీరాం, డీటీ రవీందర్, ఎంపీఈవో సోలమాన్‌రాజ్, ఏఎస్‌వో సౌమ్య, ఆర్ఐ బాలకిషన్, లలిత ఉన్నారు.

తానూరు: మండల కేంద్రంలోని రైతువేదికలో బుధవారం ఎన్యూమరేటర్లకు ఇంటింటి సర్వేపై అవగాహన కల్పించారు. తహసీల్దార్ లింగంమూర్తి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కుటుంబసభ్యుల వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. ఎంపీడీవో అబ్దుల్ సమద్, ఎంపీవో నసిరుద్దీన్, ఈజీఎస్ ఏపీవో గంగాధర్, ఆయా గ్రామాల ఈజీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, వీవోఏలు పాల్గొన్నారు.



సోన్ : మాట్లాడుతున్న జెడ్పీ సీఈవో గోవింద్

ముధోల్: ఇంటింటి సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని ప్రత్యేకాధికారి రమణ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం అంగన్‌వాడీ టీచర్లకు, పంచాయతీ కార్యదర్శులకు, రెవెన్యూ సిబ్బంది, ఆశావర్కర్లకు సర్వేపై శిక్షణ కార్యక్రమం నిర్వహించగా పాల్గొని మాట్లాడారు. తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో శివకుమార్, సిబ్బంది ఉన్నారు.

కుభీర్: మండలకేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లకు బుధవారం సమగ్ర కుటుంబ సర్వేపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నవనీత్‌కుమార్, ఎంపీవో మోహన్‌సింగ్, ఏఎస్‌వో సాయికుమార్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కుంటాల: సమగ్ర కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని డీపీవో శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం కుంటాల రైతువేదికలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్ ఖాన్, ఎంపీడీవో లింబాద్రి, ఎంపీవో ఎంఏ రహీంఖాన్, ఏపీవో గట్టుపల్లి నవీన్, ఏపీఎం అశోక్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



ముధోల్‌లో శిక్షణలో పాల్గొన్న సిబ్బంది



కుభీర్ : మాట్లాడుతున్న ఏఎస్‌వో సాయికుమార్

ఖానాపూర్: పట్టణంలోని ఎంపీపీ కార్యాలయంలో సర్వేపై మండలంలోని అధికారులు, సిబ్బందికి బుధవారం శిక్షణ నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి జీవరత్నం, ఎంపీడీవో సునీత, మున్సిపల్ కమిషనర్ మనోహర్, సీడీపీవో సరిత, డిప్యూటీ తహసీల్దార్ మంజుల, ఎంపీవో రత్నాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని రైతువేదికలో సమగ్ర ఇంటింటి సర్వేపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీఓ తిరుపతిరెడ్డి, మండల ప్రత్యేక అధికారి అంజిప్రసాద్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో పుష్పలత, కార్యదర్శులు, అధికారులు, అంగన్‌వాడీ, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

పాఠశాలల్లో దీపావళి వేడుకలు



వశిష్టస్కూల్‌లో చిన్నారులు, టీచర్ల సందడి

నిర్మల్: జిల్లాకేంద్రంలోని ఆదర్శనగర్‌లో ఉన్న వశిష్ట ఇంపల్స్‌స్కూల్‌లో బుధవారం ముందస్తు దీపావళి వేడుకలు నిర్వహించారు. చైర్మన్ గొల్లపల్లి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ మనలోని చీకట్లను తరిమివేసే దీపతోరణమే దీపావళి పండుగ అని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ మాధవి, దేవిదాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిర్మల్: జిల్లాకేంద్రంలోని గాయత్రి టౌన్‌షిప్‌లో ఉన్న చాణక్య హైస్కూల్‌లో బుధవారం దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు పాఠశాల ప్రాంగణం, తరగతి గదులను ముస్తాబు చేశారు. ముగ్గులు, దీపాలతో అలంకరించారు. కరస్పాండెంట్ వెంకట్‌రెడ్డి పండుగ విశిష్టతను వివరించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



చాణక్య స్కూల్‌లో పాల్గొన్న విద్యార్థినులు



దీపోత్సవంలో భక్తులు

గండిరామన్న ఆలయంలో..

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని గండి రామన్న దత్త సాయి ఆలయ ప్రాంగణంలో దీపోత్సవం నిర్వహించారు. సాయి దీక్ష సేవాసమితి అధ్యక్షుడు లక్కడి జగన్మోహన్‌రెడ్డి, ఉప్పుల నందు, శ్రీనివాస్, జిందం గోవర్ధన్, సాయిరాం పాల్గొన్నారు.

బుద్ధుడి బోధనలు ఆచరించాలి

తానూరు: ప్రపంచానికి శాంతి మార్గం చూపిన బుద్ధుడి బోధనలు ఆచరించాలని బౌద్ధ భిక్కుని సమవతి సూచించారు. బుధవారం మండలంలోని బెంబరలో భారతీయ బౌద్ధమహాసభ ఆధ్వర్యంలో బుద్ధుని చరిత్ర ముగింపు కార్యక్రమం నిర్వహించగా వారు మాట్లాడారు. సమాజంలో ప్రజ్ఞ, మైత్రి కరుణ అనే భావనలు పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. యువకులు మూఢ నమ్మకాలకు దూరం ఉంటూ వైజ్ఞానిక మార్గంలో ముందుకు సాగాలన్నారు. అనంతరం గ్రామం నుంచి బుద్ధ విహార్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భారతీయ బౌద్ధమహాసభ రాష్ట్ర నాయకులు ప్రభాకర్ గడపాళే ,జిల్లా అధ్యక్షులు రమేశ్‌బాబు వాగ్మారే, ఎస్సీ ఫర్‌ఎస్సీ రైట్స్ జిల్లా అధ్యక్షుడు మైసేకర్ సాయిలు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి తాలూకా అధ్యక్షుడు శంకర్ చంద్రే, ఆనంద్‌రావ్ బన్సోడే, గంగాధర్, ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

సన్మానం

నిర్మల్‌టౌన్: ఇటీవల నిర్వహించిన రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఎన్నికల్లో నిర్మల్‌కు చెందిన డాక్టర్ రామకృష్ణ జాయింట్ సెక్రెటరీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు బుధవారం నిర్మల్‌లోని తన ఆసుపత్రిలో రామకృష్ణను ఘనంగా సన్మానించారు. ఇందులో జిల్లా అధ్యక్షుడు సాదం అరవింద్, ప్రధాన కార్యదర్శి నేరెళ్ల ప్రమోద్, కోశాధికారి బద్రి శ్రీనివాస్, శేఖర్ ఉన్నారు.

చైర్మన్‌ను కలిసిన నాయకులు

సోన్: నిర్మల్ వ్యవసాయ కమిటీ చైర్మన్‌గా నియమితులైన సోమా భీంరెడ్డిని బుధవారం నిర్మల్‌లోని తన కార్యాలయంలో సోన్ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మంజులపూర్ పీఏసీఎస్ చైర్మన్ కృష్ణప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో సత్కరించారు. బర్మా గంగాదాస్, మధుకర్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, బండి లింగన్న తదితరులు ఉన్నారు.

మొక్కలు నాటిన అధ్యాపకులు

ముధోల్: మండలకేంద్రంలోని డిగ్రీ కళాలలో బుధవారం అధ్యాపకులు, విద్యార్థులు మొ క్కలు నాటారు. కళాశాల ప్రిన్సిపాల్ బు చ్చయ్య, ముధోల్ హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రోళ్ల రమేశ్, సుదర్శన్, రమేష్, జీవన్, అధ్యాపకులు ఉన్నారు.

సస్యరక్షణ చేపట్టాలి

లోకేశ్వరం: రైతులు ఆయిల్‌పాంలో సస్యరక్షణ చర్యలు చేట్టాలని ప్రీ యూనిక్ ఇండియా ఆయిల్‌పాం భైంసా డివిజన్ ఏరియా మేనేజర్ అడేపు శేఖర్ అన్నారు. బుధవారం మండలంలోని పిప్రి, నగర్, కన్కపూర్ గ్రామాల్లోని ఆయిల్‌పాం తోటలను పరిశీలించారు. ఆయిల్‌పాం కస్టర్ అధికారి సంతోష్, రైతులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

తానూరు: మండలంలోని బామ్ని శివారులో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను బుధవారం రాత్రి అరెస్టు చేసినట్లు ఎస్సై డి.రమేశ్ తెలిపారు. పక్కా సమాచారంతో దాడి చేసి బామ్నికి చెందిన ఆరుగురిని అదుపులోకి తీసుకొని వా రి నుంచి రూ.55వేలు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

సీబీఐ దర్యాప్తు పూర్తి చేయాలి

ఖానాపూర్: కోల్‌కతా ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యురాలిపై లైంగిక దాడి ఘటనలో సీబీఐ సత్వరమే దర్యాప్తు పూర్తి చేసి బాధితురాలికి న్యాయం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సునారికారి రాజేశ్ డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టీయూ జాతీయ కమిటీ పిలుపులో భాగంగా బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట నిరసన చేపట్టారు. దుర్గం లింగన్న, చిన్న రాజన్న, రాములు, సిబ్బంది రుక్మిణి, దయామణి, తదితరులు ఉన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి

లోకేశ్వరం: పశువులకు తప్పనిసరిగా గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని లోకేశ్వరం ఇన్‌చార్జి పశువైద్యాధికారి రవీందర్ అన్నారు. బుధవారం మండలంలోని మన్మద్‌లో 250 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. వీఏ అమృతం, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

కడెం: మండలంలోని ఎలగడపలో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి అధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కంటి సమస్యలున్న వారిని పరీక్షించి ఆపరేషన్ అవసరమైన వారిని ముధోల్ ఆసుపత్రికి రెఫర్ చేశారు. పలువురికి కంటిఅద్దాలు పంపిణీ చేశారు. కోఆర్డినేటర్లు సాయన్న, ఓంప్రకాశ్, సిబ్బంది వర్ష, శివ, వికాస్, తదితరులున్నారు.

దిగంబర్ మాశెట్టివార్‌కు సంతాపం



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రామారావు

భైంసాటౌన్: భైంసా మున్సిపల్ మాజీ చైర్మన్, ఉమ్మడి ఆ ది లా బాద్ డీసీసీ మాజీ అధ్యక్షుడు దిగంబర్ మాశెట్టివార్ ఇటీవల మృతి చెందారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పాలకవర్గం ఆయన మృతికి సంతాపం తెలిపింది. చైర్‌పర్సన్ సబియాబేగం అధ్యక్షతన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయగా, ఎమ్మెల్యే పి.రామారావు పటేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా దిగంబర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రెండు నిమిషాల పాటు మౌనం పాటించి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

లోకేశ్వరం: తమ గ్రామంలోని సమస్యలు పరిష్కరించాలని మండలంలోని ధర్మోర వీడీసీ సభ్యులు బుధవారం భైంసాలోని తన నివాసంలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే రామారావు పటేల్‌ను కలిశారు. వట్టోలి వెళ్లే మార్గంలో ధర్మోర శ్మశానవాటిక వరకు సీసీ రోడ్డు, పోచమ్మ ఆలయం వద్ద వంటగది, ధర్మోర సరిహద్దు ప్రాంతంలో బస్‌షెల్టర్, ధర్మోర పెద్దచెరువు పంట కాలువలు, తూముల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు ఉన్నారు.

మన్మద్ రామాలయానికి రూ.50 లక్షలు

లోకేశ్వరం మండలంలోని మన్మద్ గ్రామంలో రామాలయం నిర్మాణానికి దేవాదాయ శాఖ నుంచి రూ.50 లక్షలు మంజూరయ్యాయి. ఈమేరకు బుధవారం భైంసాలోని తన నివాసంలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రొసీడింగ్‌ను గ్రామస్తులకు అందజేశారు. పనులు పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు శేఖర్‌రెడ్డి, పృథ్వీరాజ్ పటేల్, నారాయణ్, రమేశ్, అనిల్, గంగాధర్, శంకర్, భోజారాం ఉన్నారు.



మన్మద్ గ్రామస్తులకు ప్రొసీడింగ్ అందిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

కోతుల బెడద నివారణకు చర్యలు

ఖానాపూర్: పట్టణ పరిధిలో పెరిగిన కోతుల బెడద నివారణకు చర్యలు చేపడతామని మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం అన్నారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో మాట్లాడారు. పట్టణంలో మున్సిపల్ పార్కు, అంబేద్కర్‌నగర్ కాలనీలో శ్మశానవాటికను త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. పారి శుధ్య పనులపై శ్రద్ధ వహిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ కావలి సంతోష్, కౌన్సిలర్లు జన్నారపు విజయలక్ష్మి, పరిమి లత, కిశోర్‌నాయక్, తొంటి శ్రీనివాస్, ఫౌజియా బేగం, కోఆప్షన్ సభ్యుడు బండారి కిశోర్, కమిషనర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ సత్యం

ఉపాధిహామీ గ్రామసభలు

లక్ష్మణచాంద: మండలంలోని మల్లాపూర్‌లో బుధవారం ఉపాధిహామీ గ్రామసభ నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణలో 2025–26లో చేపట్టే ఉపాధి పనులు గుర్తించి ప్రణాళికలు తయారు చేశారు. ఈసందర్భంగా పనులను ఆమోదించారు. కార్యక్రమంలో టీఏ దినేశ్, వీడీసీ సభ్యులు కేశం రమేశ్, పంచాయతీ కార్యదర్శి సుచిత్‌రెడ్డి, క్షేత్ర సహాయకులు ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

తానూరు: మండలంలోని బోల్సాలో బుధవారం ఉపాధిహామీ గ్రామసభ నిర్వహించారు. 2025–26లో చేపట్టే ఉపాధి పనులను గుర్తించి ప్రణాళికలను తయారు చేశారు. పొలాలకు వెళ్లే రోడ్లు ఏర్పాటు చేసి పూడికతీత పనులు చేపట్టనున్నట్లు ఈజీఎస్ సిబ్బంది తెలిపారు. దరఖాస్తు చేసుకుంటే అర్హులకు జాబ్‌కార్డులు అందించి ఉపాధి కల్పిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వినయ్‌కుమార్, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మల్లాపూర్‌లో గ్రామసభలో పాల్గొన్న అధికారులు

కుంటాల: జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పిస్తామని ఏపీవో గట్టుపల్లి నవీన్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని విఠాపూర్‌లో ఉపాధిహామీ గ్రామసభ నిర్వహించారు. మాజీ సర్పంచ్ గల్లాపురం లక్ష్మీరమేశ్, టీఏ మాధురి, ఎఫ్ఏ సుదర్శన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

పంటలకు మద్దతు ధర అందించాలి

ఖానాపూర్: స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం ప్రభుత్వం పంటలకు మద్దతు ధర అందించాలని ఏఐకేఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నంది రామయ్య డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో తహసీల్దార్ శివరాజ్‌కు పార్టీ నాయకులు, రైతులతో కలిసి వినతిపత్రం అందజేశారు. వ్యవసాయ మార్కెట్లలో దళారుల దోపిడీ అరికట్టాలన్నారు. జక్కుల రాజన్న, అడ్డగట్ల శంకర్, కుంచపు ఎల్లయ్య, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

పెంబి: సన్నాలతోపాటు దొడ్డు రకం వడ్లకు సైతం రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ఇవ్వాలని ఏఐకేఎస్ రాష్ట్ర సహయ కార్యదర్శి నంది రామయ్య డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మణ్‌కు మండలంలోని రైతులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఏఐకేఎస్ జిల్లా నాయకులు అడ్డగట్ల శంకర్, కుంచపు ఎల్లయ్య, కురుమ రాజన్న, గోరెభాయి, జక్కుల రాజన్న, నర్సయ్య, పలువురు రైతులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

బీఆర్ఎస్ నాయకుల సంబురాలు

ఖానాపూర్: రాష్ట్ర ప్రజలపై రూ.18,500 కోట్ల విద్యుత్ భారం పడకుండా బీఆర్ఎస్ విజయం సాధించిందని ఆ పార్టీ మండలాధ్యక్షుడు రాజగంగన్న అన్నారు. బుధవారం పట్టణంలోని జగన్నాథ్‌రావు చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు సంబురాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి టపాసులు కాల్చారు. కార్యక్రమంలో రాజు, గజేందర్, రాజన్న, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రదీప్, శ్రావణ్, కళావతి, శేఖర్, శంకర్, చంద్రహాస్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

నిర్మల్‌టౌన్: బీఆర్ఎస్ పోరాటంతో ప్రజలకు కరెంటు చార్జీల పెంపు భారం తగ్గిందని ఆ పార్టీ సీనియర్ నాయకులు రాంకిషన్‌రెడ్డి, మారుగొండ రాము అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సంబరాలు నిర్వహించారు. చార్జీల పెంపు ప్రతిపాదనను విద్యుత్ నియంత్రణ మండలి తిరస్కరించడం బీఆర్ఎస్ సాధించిన విజయమన్నారు. డాక్టర్ సుభాశ్‌రావు, నజీరుద్దీన్, విశాల్, లక్ష్మణచారి, రిజ్వాన్‌ఖాన్, హరీశ్, జగడం రాజు, తదితరులు పాల్గొన్నారు.



ఖానాపూర్‌లో పూలమాల వేస్తున్న నాయకులు

వార్డుల్లోని సమస్యలు పరిష్కరించాలి

నిర్మల్‌టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని 42 వార్డుల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా సభ్యులు బుధవారం మున్సిపల్ కమిషనర్ ఖామర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డుల్లో పారిశుద్ధ్యం, వీధిదీపాలు, శుద్ధజలం సరఫరాలో ఇబ్బందుల్లేకుండా చూడాలన్నారు. నిలిచిపోయిన సీసీరోడ్లు, డ్రెయినేజీల పనులను పూర్తి చేయాలని కోరారు. ఇందులో కమిటీ అధ్యక్షుడు అజారుద్దీన్, ఉపాధ్యక్షుడు పర్వేజ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ ఖాసీం, తదితరులు ఉన్నారు.

పుస్తక పఠనం అలవర్చుకోవాలి

లోకేశ్వరం: విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలని ఎంఈవో చంద్రకాంత్ అన్నారు. బుధవారం మండలంలోని రాజూర ప్రాథమిక పాఠశాలలో రూం టు రీడ్ సంస్థ ఆధ్వర్యంలో మోడల్ లైబ్రరీని ఎంఈవో ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడారు. విద్యార్థులు నిత్యం పుస్తకాలు చదవాలన్నారు. హెచ్ఎం రాజేశ్వర్, పీఆర్టీయూ మండలాధ్యక్షుడు రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాజారాం, పాఠశాల చైర్మన్ సరస్వతి, సాయిప్రసాద్, ముత్తగౌడ్, ముజాయిద్ ఉన్నారు.